క్లుప్తంగా

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా విష్ణు



స్టేషన్‌ఘన్‌పూర్: భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని శివునిపల్లికి చెందిన బూర్ల విష్ణుముదిరాజ్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు శివునిపల్లిలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పార్టీలో తాను చేస్తున్న కృషిని గుర్తించి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

నియామకం



రాజ్‌కుమార్

చిల్పూరు: కబడ్డీ అసోసియేషన్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఉద్దేమారి రాజ్‌కుమార్‌ను నియమించినట్లు జిల్లా అసోసియేషన్ చైర్మన్ కుమార్ గౌడ్, అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ప్రచార కార్యదర్శి తోటకూరి గట్టయ్య తెలిపారు. కబడ్డీ అసోసియేషన్ మండల నూతన కమిటీ శుక్రవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చుక్కమ్మ (పీడీ మల్కాపూర్), భూక్య సంజీవ (గార్లగడ్డతండ), ప్రధాన కార్యదర్శిగా అన్నెపు కుమార్ (పీఈటీ రాజవరం), సహాయకార్యదర్శులుగా అజయ్‌కుమార్, దిలీప్‌కుమార్, కోశాధికారిగా రణదీప్, ఈసీ మెంబర్లుగా ఉదయ్‌కిరణ్, రమేష్, పీడీ వెంకటేశ్వర్లు, పీఈటీలు కుమార్, రాజు, సుధాకర్ ఎన్నికయ్యారు.

సన్మానం



జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని విజయ పాడిపరిశ్రమ డీడీ ధన్‌రాజ్ బదిలీ అయ్యారు. కాగా, శుక్రవారం తెలంగాణ విజయ పాల పరిరక్షణ సమితి రాష్ట్ర కో కన్వీనర్ సాధం రమేశ్ ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. గత మూడేళ్ల రైతుల అభివృద్ధికి ధన్‌రాజ్ పాటుపడ్డారని అన్నారు. పాడి పరిశ్రమకు జిల్లాలో ఐడీబీఐ, ఎస్‌బీఐ బ్యాంకుల నుంచి రుణాలు అందించి పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచారని తెలిపారు.

వాస్విక్ ఫౌండేషన్‌కు అవార్డులు



బచ్చన్నపేట: వాస్విక్ ఫౌండేషన్ చేస్తున్న సేవలకు అవార్డులు లభించాయని ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా కరోనా సమయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అందించిన సేవలను గుర్తించి ఢిల్లీకి చెందిన నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్.. ఇన్‌స్పైరింగ్ యూత్ ఆఫ్ ఇండియా అవార్డులు అందించినట్లు చెప్పారు. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, ఉప్పలంచి హేమంత్‌లు కూడా అవార్డులను ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వేదికలో అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ అవార్డులతో బాధ్యత మరింత పెరిగిందన్నారు.

గుండెపోటుతో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ మృతి



నర్మెట: పీఏసీఎస్ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టె వెంకటయ్య (65) గుండె పోటుతో శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మండల కేంద్రంలో హోటల్ నిర్వహిస్తున్న ఆయన మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆయనకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, ఫరీదుల యాదయ్య తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

● ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల: నిరుపేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే తన ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రేగులతండ, రేగుల, మొండ్రాయి గ్రామాల్లో పల్లె బాట కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వీధులను కలియతిరిగి సమస్యలు తెలుసుకుని ప్రజల నుంచి వినతులు స్వీకరించి అక్కడికక్కడే కొన్నింటిని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. గత ప్రభుత్వం



వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నేరవేరుస్తుందని, రైతు రుణమాఫీతో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందని, త్వరలోనే అర్హులైన వారందరికి కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. త్వరలోనే అవసరమైన చోట సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపడుతామని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామన్నారు. ప్రజాపాలనతో ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, ధరావత్ సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్,మండల నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్కూళ్లలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలి

పాలకుర్తి టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికుల నియమించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్ల మహిపాల్‌రెడ్డి, నూకల ఎల్లారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని పాలకుర్తి, బమ్మెర, గూడూరు, వల్మిడి, విస్నూరు, తొర్రూరు పాఠశాలల్లో చేపట్టిన పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు యాజమాన్యాల, గురుకుల సొసైటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించిన ఘనత పీఆర్‌టీయూకే దక్కుతుందన్నారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వడ్లకొండ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు తీగల శ్రీనివాస్, మహిళ ఉపాధ్యక్షులురాలు ప్రవీణ, సూర్యప్రకాశ్, ఇమామ్ ఆలీ, రాజేంద్రప్రసాద్, ఏకాంబ్రం, మురళీ, మనోహర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

జఫర్‌గఢ్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి చేస్తోందని సంఘం జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి అన్నారు.



పాలకుర్తి టౌన్‌ సభ్యత్వ నమోదులో మహిపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి

సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం నాయకులు, ఉపాధ్యాయులు కలిసి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మంపేట పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు సదానందం, సంఘం బాధ్యులు సుధాకర్, సోమయ్య, పెద్దిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుణాలు అందించాలి

పాలకుర్తి: రాష్ట్రంలో మహిళా మత్స్య సహకార సొసైటీలకు ప్రభుత్వం రూ. 20 లక్షల రుణ సదుపాయం కల్పించాలని సొసైటీల రాష్ట్ర కార్యదర్శి కొప్పు పద్మ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో పంపర మల్లేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పద్మ మాట్లాడారు. రాష్ట్రంలో 600 మత్స్య సహకార సొసైటీలు ఏర్పడ్డాయని అన్నారు. మత్స్య సహకార సంఘాలకు చేపల పెంపకం ద్వారా ఆదాయాన్ని పొందే ఏర్పాటు చేయాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారుడికి రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో మత్స్యసహకార సంఘాల జిల్లా అధ్యక్షుడు మునిగెల రమేష్, మాజీ



మాట్లాడుతున్న పద్మ

సర్పంచ్ తరాల చంద్రబాబు, నీరటి చంద్రయ్య, ఊదరి మంజుల, పిట్టల స్వరూప, పిట్టల నాగజ్యోతి, యాదలక్ష్మి, చొప్పరి భిక్షపతి, కూరాకుల శ్రీనివాస్, దండు కుమార్, అన్నెపు ప్రభాకర్, జోడు యాకయ్య, దాసరి సోమన్న పాల్గొన్నారు.

గంజాయి, గుట్కాలు విక్రయిస్తే పీడీ యాక్ట్



పాన్ షాప్‌ను తనిఖీ చేస్తున్న ఎస్సై శ్వేత

తరిగొప్పుల: గంజాయి, గుట్కాలు విక్రయించే వారిపై పీడీయాక్టు నమోదు చేస్తామని ఎస్సై అయ్యాల శ్వేత హెచ్చరించారు. మండలకేంద్రంలోని పలు పాన్ షాపులను ఆమె శుక్రవారం తనిఖీ చేశారు. పాన్ షాపు నిర్వాహకులను గుట్కాలు విక్రయించరాదని హెచ్చరించారు. డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో పొగాకు గంజాయి, గుట్కాలు అమ్ముతూ యువత జీవితాలను బలి చేయొద్దని సూచించారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ గ్రామాల్లో గంజాయి, గుట్కాలు విక్రయించడంతో పాటు రవాణా చేసే వారి వివరాలను పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాన్‌షాపు, దుకాణాల్లో తనిఖీలు

రఘునాథపల్లి: మండలంలోని భానాజీపేట, రఘునాథపల్లిలోని పలు దుకాణాలు, పాన్‌షాపుల్లో నిషేధిత గుట్కా, గంజాయిపై పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎలాంటివి లభ్యం కాలేదు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిషేధిత గుట్కా, గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీఎం ప్లెక్సీకి క్షీరాభిషేకం

బచ్చన్నపేట: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆర్‌ఎంపీలు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు కనుకయ్యగౌడ్ మాట్లాడుతూ సీఎం రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఆర్‌ఎంపీ, పీఎంపీల ప్రస్తావన తీసుకువచ్చి వారికి గుర్తింపు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, ఆర్‌ఎంపీలు కె.భాస్కర్, కృష్ణ, చక్రపాణి, కృష్ణ, సుదర్శన్‌రాజు, జనార్దన్, ఉమాకాంతం పాల్గొన్నారు.



సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్‌ఎంపీలు

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

జనగామ రూరల్: సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణంలోని 30 వార్డు ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు. వార్డు కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శాగప్రమీల, విజయ, ఆర్పీలు, స్వప్న, భారతి, సునీత, లక్ష్మి పాల్గొన్నారు.

2వ వార్డులో..

శుక్రవారం డ్రైడే సందర్భంగా పట్టణంలోని 2వ వార్డులో సీజనల్ వ్యాధులపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ వాంకుడోత్ అనిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా ఇంటి అవరణను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారి శంకర్, సంధ్య, జావాన్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న శ్రీను

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా శ్వేత



బచ్చన్నపేట: చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బచ్చన్నపేట మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన నల్లనాగుల శ్వేతవెంకటాచారి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ ఏసీపీ, సెక్రటరీ ఎం.రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వైస్ చైర్మన్‌గా కామిడి జీవన్‌రెడ్డి, మెంబర్లుగా ఇర్రి రాంరెడ్డి, ఆసర్ల అంజయ్య, అర్జుల పోషిరెడ్డి, వంగ కృష్ణారెడ్డి, భేతి శ్రీనివాస్, ధరావత్ లక్ష్మి, సింగారపు కుమార్, చల్ల అండాలు, బండారి కనుకయ్య, బైరగోని భానుప్రకాష్, పాల లక్ష్మినారాయణ, తడక లింగమూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్వేత మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషి చేసిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి



దేవరుప్పుల: గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత విధులు నిర్వర్తిస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటియు) జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షుడు బస్వ రాంచందర్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సీఐటీయూ నాయకులు వెంకట్ రెడ్డి, ఉప్పలయ్య, పరమేష్, రమేష్, అశోక్, యాదగిరి, వెంకన్న, అంజయ్య, నర్సింహ, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

నర్మెట: ఉపాధిహామీ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంవహిస్తే జరిమానాతో పాటు చర్యలు తప్పవని అదనపు డీఆర్డీఓ చంద్రశేఖర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ అరవింద్ చౌదరి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 15వ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. మండలంలోని 17 గ్రామపంచాయతీల పరిధిలోని 564 పనులలో జరిగిన అభివృద్ధిని, అవకతవకలను తనిఖీ బృందాలు పరిశీలించి సమర్పించిన నివేదికను వారు వేదికపై చదివి వినిపించారు. కాగా, రూ.3.013 కోట్లు కూలీలకు, రూ. 41.48 లక్షల మెటీరియల్‌కు ఖర్చుచేయడం జరిగిందని నివేదికలో వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన అవకతవకల్లో (ఆగాపేట టీఏకు రూ. 2 వేలు, ఎఫ్ఏకు రూ. 959, అమ్మాపురం టీఏకు రూ. 1,000, బొమ్మకూర్ టీఏకు రూ. 8,353, కార్యదర్శికి రూ. 500, ఎఫ్ఏలకు 500, డీసీతండా ఎఫ్ఏ రూ. 1,636, గంటూర్ పల్లి ఈసీకి రూ. 278, టీఏ రూ. 978, కార్యదర్శికి రూ. 2,000, హన్మంతాపురం ఈసీకి రూ.1,198, టీఏకు రూ.1432, ఇప్పలగడ్డ కార్యదర్శికి రూ. 1,162, ఎఫ్ఏ రూ.168, ఇసుకబాయితండా కార్యదర్శికి రూ.702, ఎఫ్ఏ రూ.85, కన్నెబోయిన గూడెం టీఏకు రూ.668, కార్యదర్శికి రూ.473, మచ్చుపహాడ్ కార్యదర్శికి రూ. 674, ఎఫ్ఏకు రూ.349, మల్కపేట టీఏకు రూ.1502, మాన్సింగ్‌తండా కార్యదర్శికి రూ.54లు, ఎఫ్ఏ రూ.53, నర్మెట ఈసీకి రూ.1733లు, టీఏకు రూ. 4978లు, సూర్యబండతండా టీఏకు రూ.1282లు, కార్యదర్శికి రూ.1305లు, ఎఫ్ఏకు రూ.500లు, లోక్యతండా టీఏకు రూ.348లు, కార్యదర్శికి రూ.1657లు, ఎఫ్ఏకు రూ 1543లు) బాధ్యులైన వారికి జరిమానాలు విధించినట్లు నివేదికలో వెల్లడించారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ గాదెపాక రాజు, డీవీఓ చంద్రశేఖర్, ఏడీవీఓ సంధ్య, ఏపీఓ రమాదేవి, ఈసి లింగయ్య, టీం ఎస్ఆర్పీ సభ్యులు రాజు, డీఆర్పీ లు, వీఎస్ఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, టీఏలు, మేట్లు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

రఘునాథపల్లి: మహిళలు స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి సాదిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించాలని ఏపీఎం సారయ్య సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో క్రాంతి గ్రామైఖ్య సంఘం 15వ వార్షిక మహాసభ వీఓ అధ్యక్షురాలు మునుమల లక్ష్మి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ గ్రామైఖ్య సంఘంలోని మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని ఆకాక్షించారు. గ్రామైఖ్య సంఘంలోని 10 మహిళా సంఘాలకు రెండు కోట్ల బ్యాంకు రుణాలు మంజూరైనట్లు పేర్కొన్నారు. క్రాంతి గ్రామైఖ్య సంఘం ర. కోటి టర్నోవర్‌తో రూ.30 లక్షల ఆధాయంతో గ్రామైఖ్య సంఘాలకు ఆదర్శంగా నిలిచిందని ఆయన కొనియాడారు. సమావేశంలో ఎస్‌బీఐ మేనేజర్ మైనావతి, ఫీల్డ్ అఫీసర్ మునాజ్, వీఓఏ మునుముల పద్మావతి, ఎంఎస్ అకౌంటెంట్ శివారెడ్డి, సీసీ ఎల్లస్వామి, గ్రామైఖ్య సంఘం మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీఎం సారయ్య

ఎన్నికల హామీలు నెరవేర్చాలి



మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రావు

రఘునాథపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సీపీఎస్ రద్దు, డీఏ బకాయిల చెల్లింపు, నూతన పీఆర్‌సీ అమలు చేస్తామని ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల అభినందన కార్యక్రమం మండల శాఖ అధ్యక్షుడు నాగరాజం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జ్యోతి శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి జంపయ్య, యాదవరెడ్డి, ఇన్నారెడ్డి, పవన్, రాజేందర్, కమలాకర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



పాలకుర్తి టౌన్: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వావిలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.10వేల విలువైన ఆట వస్తువులు, విద్యార్థులకు రూ. 25 వేల విలువైన చేతి రైటింగ్ ప్యాడ్స్, నోట్ బుక్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. హెచ్‌ఎం పోతుగంటి నర్సయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీపీఐ

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో సర్వే నంబరు 70లో ఉన్న 50 ఎకరాల పంచరాయ భూమి పేదలకు పంపిణీ చేసే వరకూ వారికి అండగా సీపీఐ పోరాటం చేస్తుందని పార్టీ మండల కార్యదర్శి పైస రాములు అన్నారు. మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గ్రామంలో భూమి లేని నిరుపేదలు ఎందరో ఉన్నారని, పట్టాలు చేసి ఇచ్చేవరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ వారికి అండగా ఉంటుందన్నారు. అందుకే ప్రభుత్వ భూమిని చదును చేసే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇటీవల భూమి లేని పేదల పేర్లను తహసీల్ కార్యాలయంలో సమర్పించినట్లు చెప్పారు. అధికారులు స్పందించి పంచరాయ భూమిలో పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. మండల సహాయ కార్యదర్శి బోనగిరి కుమారస్వామి, కట్ట ఎల్లయ్య, దామెర సంపత్, బీకేఎంయూ మండల ప్రధాన కార్యదర్శి పిట్టల కుమార్, భూకమిటీ నాయకులు ఆకోజు రవీందర్, రొయ్యల రాజు, సుగుణమ్మ, రాదమ్మ, రాధిక, సరస్వతి, తండ రాజు, వాజ్‌పాయ్, రాంచందర్, నర్సయ్య ఉన్నారు.

అంగన్‌వాడీలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు

జనగామ రూరల్: అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని యశ్వంతాపూర్, వడ్లకొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎండీ నసీమున్నిసా, అంగన్‌వాడీ టీచర్లు, సునీత, సుకన్య, ఆయాలు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



బచ్చన్నపేట: మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన నిమ్మ రాజిరెడ్డి మృతి చెందాడు. కాగా, శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు జంగిటి విద్యానాథ్ పరామర్శించి రూ. 5వేల సాయం అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆరుగొండ పర్శరాములు, నిమ్మ సంజీవరెడ్డి, బాల్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలి



జఫర్‌గఢ్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ టి.అనిత అన్నారు. అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలచే అక్షరాభ్యాసం చేయించడంతోపాటు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, తల్లులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతున్నదన్నారు. అంగన్‌వాడీ టీచర్లు జగదీశ్వరి, ఉమ, అయాలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

బచ్చన్నపేట: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇళ్లలో మొక్కలు నాటాలని మండలంలోని మన్సాన్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గ్రామంలో గ్రామస్తులకు ఆయన మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు. వర్షాకాలంలో మొక్కలను నాటితే తొందరగా పెరుగుతాయని అన్నారు. కారోబార్ కొమురెల్లి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవర కృష్ణ, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

జంగాను కలిసిన కాంగ్రెస్ నాయకులు

దేవరుప్పుల/చిల్పూరు: తెలంగాణ కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని ఉస్మానియా జేఏసీ నేత ఇప్ప పృథ్వీ రెడ్డి, కాంగ్రెస్ యువజన మండల నాయకుడు తాళ్లపల్లి వేణు ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు కొంగరి రాములు, జోగు నర్సయ్య, బత్తిని భాస్కర్, రాపాక లక్ష్మణ్ ఉన్నారు. అలాగే చిల్పూరు మండలంలోని కృష్ణాజీగూడేనికి చెందిన నాయకులు జంగాను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి చేరాలు, యాదవ సంఘం అధ్యక్షుడు బీమన్న ఉన్నారు.

రోడ్డుకు ప్యాచ్ వర్క్‌లో నాణ్యతాలోపం



మల్కాపూర్ మార్గంలో దెబ్బతిన్న రోడ్డు

చిల్పూరు: 15 రోజుల క్రితం మల్కాపూర్ నుంచి కొమ్ముగుట్ట వరకు రోడ్డుకు చేపట్టిన ప్యాచ్ వర్క్ పనులు నాణ్యతా లోపంతో ఎక్కడికక్కడ దెబ్బతింటోంది. ఇటీవల బీటీ రోడ్డుకు గుంతలు పడడంతో ఆర్‌అండ్ బీ అధికారులు ప్యాచ్ వర్క్‌లకు టెండర్లు పిలిచారు. కానీ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ గుంతలు పడ్డ చోట మరమ్మతులు చేయకుండానే ప్యాచ్ వర్క్ చేయడంతో అది కాస్తా దెబ్బతింది. అధికారులు స్పందించి నాణ్యతతో కూడిన పనులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

‘అక్రమ అరెస్టులు సరికాదు’

రఘునాథపల్లి: నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని చేపట్టిన టీజీ పీఎస్సీ ముట్టడికి వెళ్లకుండా అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్ అన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, గ్రూప్-2 పోస్టులు పెంచాలనే డిమాండ్‌తో తలపెట్టిన టీజీ పీఎస్సీ ముట్టడిని భగ్నం చేయడంలో భాగంగా పలువురు బీఆర్ఎస్ యూత్ నాయకులను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేస్తే సహించబోమని వారి పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్‌గౌడ్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు కొత్తపల్ల శ్రీధర్, కందుకూరి రాజు, నరేష్, మహేందర్‌రెడ్డి, ద్యావర రాజు, కుమార్ ఉన్నారు.

అరెస్టు ప్రజాస్వామికం

దేవరుప్పుల: ప్రజాపాలనలో ప్రజాస్వామ్యయుతంగా ఆందోళనలు చేసే హక్కులను కాలరాసే దిశలో ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున కామారెడ్డిగూడేనికి చెందిన చింత రవిని స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్‌ను స్వీకరించి ఆచరణాత్మంగా అమలు చేసేలా హామీ ఇవ్వాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం అణిచివేసే చర్యలు తగవని అన్నారు.

విద్యార్థుల మదిలో మెదలాలి

లింగాలఘణపురం: పాఠశాలల్లో ఉపాధ్యాయులు అందించిన సేవలు విద్యార్థుల మదిలో మెదలాలని నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి అన్నారు. మండలంలోని నేలపోగుల రత్నమాల కేసరి ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికే కార్యక్రమాన్ని హెడ్మాస్టర్ నవీన్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ స్వగ్రామంలో పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ఎన్ఆర్ఐ కేసరి లక్ష్మీనారాయణ సేవలను అభినందించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మాధవి, సారయ్య, సత్తయ్య, వెంకటేశ్వర్లు, రాజశ్రీ, మల్లయ్యలను శాలువాలు పూలమాలలతో సన్మానించి వీడ్కోలు తెలుపగా బదిలపై వచ్చిన నర్సింహరాములు, ఉప్పలయ్య, కోటి, రాఘవ, యాకలక్ష్మిలకు స్వాగతం పలికారు. ఏఏపీసీ చైర్మన్ స్వాతి, మల్లేశం, నర్సయ్య పాల్గొన్నారు.



సన్మాన గ్రహీతలతో నోడల్ ఆఫీసర్ తదితరులు